మోపబడి చెరసాలలో ఉన్నాడు. తాను ఐగుప్తునకు ప్రధానమంత్రిగా ప్రకటింపబడే కొన్ని గంటల ముందు పిచ్చివానిలా చెరసాలలో ఉన్నాడు (ఆది.కా. 41:14).

కాని, తాను పొందిన వాగ్దానం దేవుడు నెరవేర్చగలడని నమ్మాడు. పరిస్థితులు నూరు శాతం వ్యతిరేకముగా ఉన్నా, ఏ సందేహం లేకుండా నూరు శాతం దేవునిపై ఆధారపడినాడు. ఇటువంటి విశ్వాసం నీకున్నదా? పరిస్థితులను చూసి సందేహపడుతున్నావా? వాతావరణాన్ని క్షణంలో మార్చగల దేవుడు, నీ క్లిష్ట పరిస్థితిని క్షణంలో మార్చగల సమర్ధుడు. దేవునిపై విశ్వాసం పెట్టుటయే మన పని.

3. **సహవాసముతో కనిపెట్టుట:** అపోస్తలులు మాత్రమే ప్రార్ధన చేయలేదుగాని, 120 మంది సహోదరులు ఆ మేడ గదిలో ఉన్నారు. ఆత్మీయ జీవితములో 'ఒంటరిగా పోరాడుట' చాల ప్రమాదకరం. ప్రస్తుత దినములలో అది మరి ప్రమాదకరం. అపోస్తలులు సహవాసంతో వాగ్దానం కొరకు కనిపెట్టారు.

ప్రస్తుత దినములలో ఏ సహవాసం మంచిదో తెలుసుకోవడం కష్టతరమైనది. అందుకే యేసు ప్రభువు ఈ లోకంలో ఉన్నప్పుడు శిష్యులతో ఇలాగు చెప్పాడు. 1. ఎవడును మిమ్మును మోసపుచ్చకుండ చూచుకొనుడి 2. మిమ్మును గూర్చి మీరే జాగ్రత్తపడుడి 3. మెలుకువగా నుండుడి (మార్కు 13:5,9,37). ఎటువంటి సహవాసంలో ఉన్నామో పరిశీలించవలసిన బాధ్యత మనదే.

ఎవరికైనా ప్రార్ధన అంశములు చెప్పాలంటే భయపడవలసిన పరిస్థితి. తోటివారి పరిస్థితులు చూసి ప్రార్ధించుటకంటే ప్రచారం చేసే రోజులివి. కాలక్షేపానికి ఎదుటివారి సమస్యలు చెప్పుకొని నవ్వుకొనే స్థితిలో అనేక క్రైస్తవులున్నారు. నిజం చెప్పాలంటే విశ్వాసికి సమస్యలు వచ్చేది సంఘం నుండే. అలాగని సంఘం విడిచిపెట్టగలమా? ఆశీర్వాదము కూడ సంఘం నుండే వస్తుంది.

ప్రార్ధనలో విశ్వాసంలో కనిపెడుతున్న మనం, ఎటువంటివారితో సహవాసం కలిగియున్నామో పరీక్షించుకోవాలి. ఆ మేడగదిలో 120 మందిలో అందరు ప్రార్ధించేవారేగాని, కాలక్షేపం చేసేవారు లేరు. నీవు ఎటువంటి వారితో సహవాసం కలిగియున్నావు?

దేవుడు ఇచ్చిన వాగ్దానం కొరకు ప్రార్ధనలో, విశ్వాసముతో, సహవాసములో కనిపెట్టికొనియుంటే, అన్ని కలిగి జయ జీవితం జీవిస్తాము.

**అందరికి అనుకూలముగడుటకు:**

ఈ మాసం నుండి ప్రతి శుక్రవారం సా||6:00 గం||ల నుండి

సా||7:00 గం||ల వరకు విజ్ఞాపన ప్రార్ధనలు.

సా||7:00 గం||ల నుండి సా||8:00 గం||ల వరకు బైబిల్ స్టడీ

**గమనిక: సీయోను సందేశం గురించి మీ అభిప్రాయములు సజెషన్ బాక్స్ లో వేయగలరు...**



# ప్రపంచ వ్యాపారమునకు పాలిభాగస్తులు అవసరత !

## NEED PARTNERS FOR INTERNATIONAL BUSINESS

ఏదైనా ఒక వస్తువు(Product) పరిచయం చేయాలంటే చాలా విస్తృతంగా ప్రకటనలు చేస్తారు. ద్రవ్యము ఖర్చుపెడతారు. కారణం ప్రతి ఒక్కరు ఆ వస్తువునకు ఆకర్షించబడి దానిని కొనుగోలు చేయవలెనని ప్రయత్నిస్తారు. కొన్ని వస్తువులు ఆయా దేశములకు మాత్రమే పరిమితమై ఉంటాయి. కాని, ఈ దినము సర్వలోకము నిమిత్తము సర్వ మానవాళికి అత్యవసరమైన సంతోషం, సమాధానం, తృప్తి కలుగజేయు దానిని మీకు పరిచయము చేసి, దాని అవసరత ప్రతి ఒక్కరికి ఎంతో మేలు చేకూర్చును కాబట్టి పాలిభాగస్తుల అవసరత ఉన్నదని తెలియజేస్తున్నాను. దాని పేరు 'శుభవార్త', 'రక్షణ వార్త' (GOOD NEWS).

2000 సం||ల క్రితం వ్యవస్థాపకుడు పరము నుండి భువికి వచ్చి పరిచయం చేసాడు. నదితీరాన, సముద్రతీరాన, సమాజ మందిరములలో, కొండ ప్రాంతములకు వెళ్లి పరిచయం చేసాడు. ఆ వార్త ఇహ సంబంధమైనది కాదు, పరసంబంధమైనది. అందుకే పరము నుండి ఆయనే దిగివచ్చి పరిచయం చేసాడు. నా వెంబడి రండని 12 మందిని పాలిభాగస్తులుగా ఉండుటకు పిలిచాడు (మార్కు 1:17)(CALLED TO BE PARTNERS). ఒక్కడు మోసం చేసాడు, ఇతరులు భూదిగంతముల వరకు వెళ్ళి రక్షణ వార్త పరిచయం చేసారు.

రెండవ గుంపు - పాలిభాగస్తులుగా ఉండుటకు ప్రోత్సహించాడు (ENCOURAGED TO BE PARTNERS). వారు ప్రభువును సేవించుచు ఉపవాసము చేయుచుండగా పరిశుద్ధాత్మ - నేను బర్నబాను సౌలును (పౌలు) పిలిచిన పనికొరకు వారిని ప్రత్యేకపరచుడని వారితో చెప్పెను(అపో.కా. 13:2). మూడవ గుంపు - పాలిభాగస్తులుగా ఉండుటకు ఏర్పరచుకున్నాడు (CHOSEN TO BE PARTNERS). చీకటిలో నుండి ఆశ్చర్యకరమైన వెలుగులోనికి మిమ్మును పిలిచిన వాని గుణాతిశయములను ప్రచురము చేయు నిమిత్తము ఏర్పరచబడిన వంశమును, రాజులైన యాజక సమూహమును, పరిశుద్ధ జనమును, దేవుని సొత్తయిన ప్రజలునైయున్నారు(1 పేతురు 2:9).

ఏర్పరచుకొన్న నీవు గుంపులో ఉన్నావా? ఈ ఆత్మీయ వ్యాపారములో నీవు నేను పాలిభాగస్తులుగా ఉండుటకు మనలను విలువపెట్టి కొన్నాడు. ఈ కార్యము చేయువాని జీతము నా యొద్ద ఉన్నదని చెప్పాడు. ఆయన ఎవరికి అచ్చి ఉండే దేవుడు కాదు. అపో. పౌలు - నేను ఈ కార్యములో పాలిభాగస్తునిగ ఉండకపోతే నాకు శ్రమ అంటున్నాడు. ఉన్నామా? చేస్తున్నామా? కొనసాగుచున్నామా? మీ దరఖాస్తు కొరకు విలువపెట్టి కొన్న ప్రభువు ఎదురు చూస్తున్నాడు.

# యేసు పునరుత్థానము దేనిని ఋజువు చేసింది?

1. **యేసు దేవుని కుమారుడు:** "యేసుక్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానముగాను, మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మనుబట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపింపబడెను." (రోమా 1:4)

2. **రక్షణ సంపూర్ణమైనది:** "ఆయన మన అపరాధముల నిమిత్తము అప్పగింపబడి, మనము నీతిమంతులముగా తీర్చబడుటకై లేపబడెను." (రోమా 4:25)

3. **నూతన జీవము పొందుదుము:** "కాబట్టి తండ్రి మహిమవలన క్రీస్తు మృతులలో నుండి యేలాగు లేపబడెనో, ఆలాగే మనమును నూతనజీవము పొందినవారమై నడుచుకొనునట్లు, మనము బాప్తిస్మమువలన మరణములో పాలుపొందుటకై ఆయనతోకూడ పాతిపెట్టబడితిమి." (రోమా 6:4)

4. **మన కొరకు విజ్ఞాపనము చేయువాడున్నాడు:** "శిక్ష విధించువాడెవడు? చనిపోయిన క్రీస్తు యేసే; అంతేకాదు, మృతులలోనుండి లేచినవాడును దేవుని కుడిపార్శ్వమున ఉన్నవాడును మనకొరకు విజ్ఞాపనముకూడ చేయువాడును ఆయనే." (రోమా 8:34)

5. **ఒక రోజు తీర్పు తీర్చుతాడు:** "ఎందుకనగా తాను నియమించిన మనుష్యునిచేత నీతి ననుసరించి భూలోకమునకు తీర్పుతీర్చ బోయెడి యొక దినమును నిర్ణయించి యున్నాడు. మృతులలోనుండి ఆయనను లేపినందున దీని నమ్ముటకు అందరికిని ఆధారము కలుగజేసియున్నాడు." (అపో.కా. 17:31)

6. **మృతులు జీవింతురు:** "ఇదిగో మీకు ఒక మర్మము తెలుపుచున్నాను; మనమందరము నిద్రించముగాని నిమిషములో, ఒక రెప్పపాటున కడబూర మ్రోగగానే మనమందరము మార్పుపొందుదుము. బూర మ్రోగును; అప్పుడు మృతులు అక్షయులుగా లేపబడుదురు, మనము మార్పు పొందుదుము." (1 కొరింథీ 15:51,52)

7. **యేసు ప్రభువైయున్నాడు:** "తాను మృతులకును సజీవులకును ప్రభువైయుండుటకు ఇందు నిమిత్తమే గదా క్రీస్తు చనిపోయి మరల బ్రతికెను." (రోమా 14:9)

8. **సువార్త ప్రకటన వ్యర్థము కాలేదు:** "మరియు క్రీస్తు లేపబడియుండనియెడల మేము చేయు ప్రకటన వ్యర్థమే, మీ విశ్వాసము వ్యర్థమే." (1 కొరింథీ 15:14)

9. **విశ్వాసం వ్యర్థం కాలేదు:** "మృతులు లేపబడని యెడల క్రీస్తుకూడ లేపబడలేదు. క్రీస్తు లేపబడనియెడల మీ విశ్వాసము వ్యర్థమే, మీరింకను మీ పాపములోనే యున్నారు." (1 కొరింథీ 15:16,17)

10. **దౌర్భాగ్యులము కాదు:** " ఈ జీవిత కాలముమట్టుకే మనము క్రీస్తునందు నిరీక్షించు వారమైనయెడల మనుష్యులందరి కంటే దౌర్భాగ్యులమై యుందుము." (1 కొరింథీ 15:19)



# కనిపెట్టుడి (Wait Upon)

అపో.కా. 1:4- ...మీరు యెరూషలేము నుండి వెళ్లక, నా వలన వినిన తండ్రి యొక్క వాగ్దానము కొరకు కనిపెట్టుడి.

'కనిపెట్టుట' అంటే 'ఎదురు చూచుట'. యేసు ప్రభువు పునరుత్థానుడైన తరువాత, ఆరోహణమవ్వక మునుపు శిష్యులకు తెలియజేసిన మాట వాగ్దానం కొరకు కనిపెట్టుడి. కనిపెట్టుట అనేది క్రైస్తవ విశ్వాస జీవితమునకు ముఖ్యమైన ఆధారం. క్రైస్తవుడు ఊహించుకొనుట ద్వారా కాదు కనిపెట్టుట ద్వారానే ఏమైనా సాధించగలుగుతాడు. ఆ దినం అపోస్తలులు దేవుని వాగ్దానం కొరకు ఎలాగు కనిపెట్టి పొందుకున్నారో మనం పరిశీలిస్తే, మన జీవితములో కూడ సమస్తం పొందగలుగుతాము.

1. **ప్రార్ధనలో కనిపెట్టుట:** యోహాను 15:7 – నాయందు మీరును మీయందు నా మాటలును నిలిచియుండినయెడల మీకేది యిష్టమో అడుగుడి, అది మీకు అనుగ్రహింపబడును. క్రీస్తునందు ఉండి, వాక్య ప్రకారం జీవిస్తే ఏది అడిగినా దేవుడు ఇస్తాడు. అడుగుట మాత్రమే క్రైస్తవుని పని. అడిగినది ఎలా ఇవ్వాలో, ఎప్పుడు ఇవ్వాలో దేవుని పని. అడిగినవాడు తరువాత చేయవలసిన పని కనిపెట్టుట.

ప్రార్ధనలో అనేకులు చేసే తప్పిదం ఒకటున్నది. ఈ తప్పు యోనా కూడా చేసాడు. నీనెవె పట్టణములో దేవుని మాటలు తెలియజేయగా ఆ పట్టణమంత మారుమనస్సు పొందుకున్నారు. ఇది చాలా ఆశ్చర్యమైన విషయం. ఒక్క ఆత్మ రక్షించబడితేనే పరలోకంలో సంతోషం కలుగుతే, పట్టణమంత మారిపోతే పరలోకంలో ఎలా ఉండాలి? ఇంత గొప్ప అద్భుతకార్యం చూసి యోనా దేవునికి కృతజ్ఞత చెల్లించలేదు కాని, బహు చింతాక్రాంతుడై కోపగించుకున్నాడు (యోనా 4:1). ఇంత కోపానికి కారణం- యోనా ప్రార్ధన చేసి, ఆ ప్రార్ధన జవాబు కూడా తానే రాసేసుకున్నాడు. ఆ దేశం నాశనమైపోతుందని ఊహించుకున్నాడు, ఊహించినట్లుగా జరుగకపోయేసరికి నిరుత్సాహపడిపోయాడు. అనేకులు యోనావలె దేవునికి చిత్తానికి అవకాశం ఇవ్వకుండ స్వంతగ ఊహించుకొని పొరపాటు చేస్తారు.

క్రైస్తవుడు ప్రార్ధన చెయ్యాలి, కార్యం దేవుడు చేస్తాడు. కార్యం జరిగేవరకు మనం కనిపెట్టువారమైయుండాలి కాని, దేవుడు చేసే కార్యం కూడా మనమే ఊహించుకుంటే నిరుత్సాహం మనలను జయిస్తుంది.

2. **విశ్వాసంతో కనిపెట్టాలి:** అపోస్తలులు ఆ రీతిగా ఎడతెగని ప్రార్ధనలు చేయుటకు ముఖ్యకారణం, దేవుడు వాగ్దానమిచ్చి నేరవేరుస్తాడని నమ్మారు. విశ్వాసంలేని ప్రార్ధన వ్యర్థం.

యోసేపుకు 17సం||ల వయస్సులో దేవుడు వాగ్దానం చేసాడు. ఆ వాగ్దానం తన 30 సం||ల వయసులో నెరవేరింది. దాదాపు 13 సం||లు యోసేపు కనిపెట్టాడు. ఈ 13 సం||లు యోసేపుకు ఎదురైన ఏ పరిస్థితి తనకు అనుకూలముగ లేదు. తోటి సహోదరులు శత్రువులైపోయినారు. తనను చంపుటకు ప్రయత్నించారు. ఇష్మాయేలీయులకు అమ్మివేసారు. ఐగుప్తులో బానిసగా ఉన్నాడు. చేయని నేరం, మీద

**గమనిక :**

ప్రియమైన పాఠకులు! మీరు వాక్యంలో ఇంకా లోతైన విషయాలు తెలుసుకోవాలనే ఉద్దేశంతోనే క్విజ్ వేస్తున్నాము. దయచేసి కొంత సమయం కేటాయించి చదివి క్విజ్ వ్రాయుటకు ప్రయత్నం చేయగలరు. చదివి వ్రాయుట వలన క్రొత్త విషయాలు మాత్రమే కాదు ఆ సమయములో వాక్యముతో దేవుడు మీతో మాట్లాడుతాడు. పరిశుద్ధాత్మ మిమ్ములను నడిపించును.

జవాబులు వాక్యమంత వ్రాయకుండ సరియైన పదములను రిఫరెన్సులతో వ్రాయండి.

**బైబిల్ క్విజ్ 15**

## అపోస్తులుల కార్యముల నుండి

1. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని ఎవరు ఎవరినోట పలికించారు?
2. యూలి ఎవరు?
3. గాయియును, అరిస్తర్కును ఎవరు పట్టుకున్నారు?
4. సంఘం విస్తరించాలంటే ఏమి కలిగియుండాలి?
5. మెలితే ద్వీపం ముఖ్యుడెవరు?
6. పౌలు ఏ విషయమందు ఆతురతగలిగియున్నాడు?
7. పరిశుద్ధాత్మ ఏ విషయముల గురించి పౌలునకు సాక్ష్యమిచ్చాడు?
8. నాకు జీవమార్గములు తెలిపితివి అని ఎవరు ఎవరి గూర్చి అన్నారు?
9. విగ్రహములతో నిండియున్న పట్టణమేది?
10. దేవుని రాజ్యములో చేరాలంటే ఏమి అనుభవించాలని పౌలు బోధించాడు?

**సమాధానములు వచ్చే సంచికలో**

**క్విజ్ 14 సమాధానములు:** 1. ఉదయము 6 గం||ల సమయములో 2. అనేకమైన ఇతర సూచక క్రియలు 3. తిబెరియ4. దేవుడు ఎక్కడ ఉండునో అక్కడ సేవకుడు ఉండును 5. ఒకని యెడల ఒకడు ప్రేమగలవారై 6. సత్యము భోదించుటకు 7. సిద్ధమైన తండ్రి అనుగ్రహించు వారందరిని 8. దేవుని సాక్ష్యం 9. మీ సంతోషం పరిపూర్ణము అగునట్లు 10. దైవభక్తుడై యుండి ఆయన చిత్తము జరిగించిన యెడల.

**క్విజ్ 14 - సరియైన సమాధానములు వ్రాసినవారు:** 1Jyothi Christopher 2. Y. Mary Prasad 3. K. Madhavi 4. Rebecca Issac 5.Martha



**బైబిల్ క్విజ్ 8**

**సండేస్కూల్ క్విజ్ 15 సం||ల లోపు పిల్లలకు**

## మత్తయి సువార్త 16 నుండి 28 అధ్యాయముల వరకు

1. పరలోకరాజ్యము యొక్క తాళపు చెవులు ఎవరికి ఇవ్వబడెను?
2. యేసు ఎవరి ఇంటిలో ఉన్నప్పుడు మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తల మీద పోయబడినది?
3. దేవుని రాజ్యం ఏ జనులకు ఇవ్వబడినది?
4. మగ్దలేనే మరియ ఎప్పుడు సమాధి దగ్గరకు వచ్చినది?
5. ఎంతమంది ఏకీభవిస్తే పరలోకమందున్న తండ్రి వలన మనకు దొరుకుతుంది?
6. ఎవరి స్తోత్రము సిద్ధింపచేయబడినది?
7. అందరికంటే గొప్పవాడు ఎలా ఉండాలి?
8. ఎవరు నిత్యజీవమునకు పోవుదురు?
9. శోధనలో ప్రవేశించకూడదంటే ఏమి చేయ్యాలి?
10. ఎవరు బట్టలు చింపుకున్నారు?

**సరియైన జవాబులు వ్రాసిన వారు 7306935455 ఈ నెంబర్ కి ఫోన్ చేసి తెలియజేయగలరు.**

**క్విజ్ 7 కి సమాధానములు వ్రాసినవారు:** 1. Charan Chand 2. K.Sandeep

## ఇద్దరు

1. ఇద్దరు కలిసి వెళ్ళుచుండగ యేసు దగ్గరకు వచ్చి వారితో నడిచెను. (లూకా 24:13-16)
2. ఇద్దరు దేనిని గూర్చియైనను ఏకీభవించిన యెడల అది దొరకును. (మత్తయి 18:19)
3. యేసు సువార్త సేవకు ఇద్దరిద్దరినిగా పంపెను. (లూకా 10:1)
4. యెహోషువా ఇద్దరిని వేగుచూచుటకు యెరికోకు పంపెను. (యెహోషువా 2:1)
5. ఉపవాసముండి ప్రార్ధన చేయుచుండగ, పరిశుద్దాత్మ ఇద్దరిని సేవకి పిలిచాడు. (అపో. కా. 13:2)